నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శివారు గ్రామాల్లో కానరాని అభివృద్ధి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి గ్రామ శివారు ప్రాంతంలో అభివృద్ధి జాడ కనిపించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. వాడపల్లి శివారు శ్రీనివాసనగర్‌పై పాలకులు, అధికారులు దృష్టి సారించక పోవడంతో డ్రైనేజీ రోడ్డు సదుపాయాలు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. గ్రామ పంచాయతీ పాలక వర్గం గత మూడేళ్ళుగా తమను పట్టించుకోక పోవడంతో ఇక్కడ సమస్యలు త్రిష్ణ వేసాయని వాడపల్లి శివారు శ్రీనివాస్ నగర్ వాసులు వాపోతున్నారు. వాడపల్లి శివారు శ్రీనివాస్ నగర్లో డ్రైనేజీలు రోడ్లు నిర్మించాలని గ్రామ పంచాయతీ పాలక వర్గం చుట్టూ గత ప్రభుత్వ హయాంలో కాళ్ళు అరిగేలా తిరిగి ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని శ్రీనివాస్ నగర్ వాసులు ఆరోపిస్తున్నారు. వాడపల్లి గ్రామానికి దూరంగా విసిరివేసినట్టుగా వుండే శివారు ప్రాంతం శ్రీనివాస్ నగర్‌లో పంచాయతీ విధిలైట్లు వెలగకపోవడంతో చీకటిలో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నమని, పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వదిలి వాడపల్లి శివారు శ్రీనివాస్ నగర్‌లో అభివృద్ధి పనులు చేపట్టి వీధి దీపాలు వెలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

పథకం ప్రకారమే బియ్యం మాఫియా నిర్వహించారు

- వైసీపీ దొంగలకు భరోసా కల్పించేందుకే జగన్ యాత్ర

- కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : గత వైసీపీ ప్రభుత్వం పథకం ప్రకారమే అక్రమంగా రేషన్ బియ్యంను తరలించారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. ఈ రేషన్ బియ్యం అక్రమంగా తరలించడంలో ప్రధాన సూత్రధారి అప్పటి కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అతని తండ్రి భాస్కర్ రెడ్డి, తమ్ముడు వీరభద్రారెడ్డిలు వీరికి సహకరించింది అప్పుడు సీఎం జగన్ అని అన్నారు. ద్వారంపూడి ఎమ్మెల్యే గాను భాస్కర్‌రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ గాను, వీరభద్రారెడ్డి, రాష్ట్ర రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు గాను ఒక రేషన్ బియ్యం మాఫియా నిర్వహించారన్నారు. ఈ రేషన్ బియ్యం మాఫియాకు జగన్ సహకరించాడని చెప్పారు. రేషన్ బియ్యం అందించే వాహనాలు ద్వారా వీటినిసేకరించివిదేశాలకుతరలించిఅక్రమ వ్యాపారాలు చేశారన్నారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వనమాడి విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. కాకినాడ నగరంలో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి ఎన్నో అక్రమాలు, అరాచకాలు చేశారన్నారు. అవి

ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని ద్వారంపూడి అధికారంలో ఉండగా అతనిపై ఏ విధమైన కేసులు పెట్టేందుకు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ద్వారంపూడి చేసిన అక్రమాలను నాడు ఆరోపిస్తే ఇప్పుడు ఆధారాలతో సంబంధిత అధికారులకు అందించామని అతనిపై చర్యలు ఉంటాయన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 30 వేలు ఇచ్చామని చెప్పుకున్న వాటిలో కనీసం 3 వందల ఇళ్ళను కూడా పూర్తి చేయలేని అసమర్థ పాలనని చెప్పారు. వైసీపీ హయాంలో అన్ని శాఖల నిధులను దుర్వినియోగం చేశారని ప్రస్తుతం ఆ శాఖలకు మంత్రులుగా ఉన్నవారు నిధులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జగన్ మాజీ సీఎం జగన్ వైసీపీకి చెందిన దొంగలకు భరోసా, ధైర్యం చెప్పేందుకే యాత్ర చేస్తున్నారన్నారు. జగన్ చేసే యాత్ర తొలుత కాకినాడ నుంచే ప్రారంభిస్తే ద్వారంపూడి చేసిన అక్రమాలు ఏమిటో బయటకు తెలుస్తాయన్నారు. నాడు బియ్యం వ్యాపారం చేసుకుంటాం మేము కింగులం అన్న ద్వారంపూడి ప్రస్తుతం మేము చాలా చిన్నవాళ్ళమంటూ చెప్పి తన భేలతనాన్ని బహిర్గతం చేసుకున్నారన్నారు. అక్రమాలకు వినియోగించుకున్న కాకినాడ పోర్టును తిరిగి కూటమి ప్రభుత్వం హయాంలో మంచి పేరు ప్రఖ్యాతలు నిలుపుతామని ఎమ్మెల్యే వనమాడి చెప్పారు. ఈ సమావేశంలో నగర టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ఒమ్మి బాలాజీ, నాయకులు తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, బచ్చు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్ సంఘం ఉపాధ్యక్షుడిగా మల్లేశ్వరరావు

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా దుర్గా మల్లేశ్వర స్వామి కార్పెంటర్ చేతి వృత్తుల సంక్షేమ సేవా సంఘం. జిల్లాఅధ్యక్షులు దేవాదుల సూర్య నారాయణమూర్తి, రామచంద్రపురానికి చెందిన తల్లోజు మల్లేశ్వరరావుని జిల్లా కార్పెంటర్ సంఘం ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పదవి కల్పించిన జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణ మూర్తికి, సంఘం గౌరవ అధ్యక్షులు అప్పారి శ్రీనివాస్‌కి కృతజ్ఞతలు తెలిపారు, సంఘ జిల్లా ఉపాధ్యక్షులుగా స్వీకరించిన నేను బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, సంఘాన్ని బలోపేతంచేస్తానని, జిల్లా వ్యాప్తంగా సభ్యత్వాలు నమోదు చేస్తానని, ప్రతి కార్పెంటర్ సమస్యల పైన రాజిలేని పోరాటంచేస్తానని, విశ్వకర్మ యోజన పథకం సద్విని యోగం చేసుకునేలాగ అందరకు అందేటట్లుగా కృషిచేస్తానని, మండలాల్లో కమిటీలు వేస్తానని అన్నారు. ఈ పదవి ఇవ్వడం పట్ల సంఘ సభ్యులు గున్నేపల్లి భీమశంకరం, పితాని బేబీరావు, కొనుకు వెంకటేశ్వరావు, కుసుమే నర్సింహారాజు, సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

డాక్టర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి శుక్రవారం నివాళులు అర్పించారు. దళిత, బహుజన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పాల్గొన్నారు. దేశానికి ఆయన చేసిన ఎన్నో సేవలను స్మరించుకుంటూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, పార్టీ నాయకులు నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో దళిత నాయకులు జయరాజు, ఎన్డీయే కూటమి పార్టీల నాయకులు పి.మోహన్, ఎం.బాపిరాజు, పి.శ్రీనివాస్ రావు, ఎస్.బాపిరాజు, వై.నిరంజనీదేవి, గణపతి, డి.జనార్ధన్, మైనారిటీ విభాగ నాయకులు షేక్ ఇబ్రహీం, చక్రపాణి,ఎస్ సత్యవతి, సింహాద్రి, ఎస్ వెంకన్న, టి.సతీష్ వర్మ, పి.అబ్బులు, కొండబాబు, కన్నారం నాగు, పి.బాబి, సింహాచలం, కె.బాపన్న దొర తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్ చేశారు. వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ఏఎస్‌పి ఆధ్వర్యంలో ఎన్‌సిఎస్‌టికు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకులాలలో 1700 మంది అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు పని చేస్తున్నారన్నారు. వారు లేనిదే గిరిజన గురుకులాలు లేవని. వారి చేత వెట్టిచాకిరీ చేయిస్తున్న ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వడం లేదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను అన్నారు. గతంలో సుప్రీంకోర్టు కోర్టు ఇచ్చిన కనీస పనికి కనీస వేతనం ఇవ్వాలని ఉత్తర్వులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు వేతనాలు సరిపోక ఇల్లు గడవని పరిస్థితి నెలకొందన్నారు. 10 సంవత్సరాలు నుండి పనిచేస్తున్న వారు తక్కువ జీతం తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వం మారినప్పుడల్లా న్యాయం జరుగుతుందని వారు ఆశాభావంతో ఉన్నారన్నారు. కానీ ఇటీవల గిరిజన సంక్షేమశాఖ మంత్రి మాటలు విన్న తరువాత ఆ నమ్మకం పోయిందన్నారు. ప్రభుత్వం తీయబోయే డిఎస్‌సిలో వీళ్లంతా సెలెక్ట్ అవుతారు, మిగతా వారికి ప్రత్యామ్నాయం చూస్తామని అనడం హాస్యాస్పదం అన్నారు. ఇప్పటికైనా గిరిజన గురుకులాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులను కనీసం ఔట్ సోర్సింగ్ నుండి కాంట్రాక్టు పద్ధతిలోకి తీసుకొని వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులు, అధ్యాపకులు స్కూల్స్, కాలేజీలులో లేకపోవడంతో ఆదివాసీ విద్యార్థుల విద్య అగమ్య గోచరంగా మారిందన్నారు. గిరిజన గురుకులాల్లో ఉన్న 1700 మంది ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ తరుపున గత నెల 27న జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేశామని, దానిపై 30 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపాల్, సెక్రటరీకు నోటీసు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రభుత్వం మొండి పట్టు వీడి దిగివచ్చి వారి డిమాండ్లు నెరవేర్చకుంటే ఈ ఉద్యమం మరింత ఉధృతం అవుతుందన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థులచే ట్రాఫిక్ అవగాహన ర్యాలీ

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : శుక్రవారం స్థానిక శ్రీ చైతన్యస్కూల్ విద్యార్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామచంద్రపురం సబ్ ఇన్స్పెక్టర్ కే.ఏ.వి.ఎస్. ఆర్ ఆచార్యులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ సక్రమంగా పాటించకపోవడం వల్ల హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల అనేకమంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని అటువంటి ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పిస్తూ విద్యార్థులు నిర్వహిస్తున్నటువంటి ఈ కార్యక్రమం ఎంతో అభినందనీయమైన విషయమని అన్నారు. అదేవిధంగా మహిళల సంరక్షణ అనే విషయంపై ఆయన ప్రసంగించారు. సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న దాడులకు ఏ విధంగా నివారణ చర్యలు తీసుకోవాలి, ఎటువంటి జాగ్రత్తలు స్త్రీలు పాటించాలో కూడా తెలిపారు. శ్రీ చైతన్య స్కూల్ రీజినల్ ఇన్చార్జి ఎం.లక్ష్మి నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ,ప్రతి విద్యార్థి తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆమె అన్నారు. అనంతరం శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ కె.రాము మాట్లాడుతూ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రతి నెల సామాజిక విషయాలపై అవగాహన కలిగించాలి అనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగా ఈ నెల స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం సేఫ్ ఇండియాలో భాగంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్లకార్డులను ప్రదర్శిస్తూ హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ పెట్టుకోవాలని, వాహనదారులందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని నినాదాలు చేస్తూ బ్యాంక్ సెంటర్ నుండి రాజగోపాల్ సెంటర్ వరకు హెల్మెట్ ధరించని, సీట్ బెల్ట్ పెట్టుకోని వాహనదారులను ఆపి గులాబీలు పంచుతూ వినూత్న రీతిలో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

'బెట్టింగ్ గ్యాంగ్ కేరాఫ్ కాకినాడ' టీజర్ లాంచ్

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం జనసేన పార్టీ ఆఫీసులో బెట్టింగ్ గ్యాంగ్ కేర్ ఆఫ్ కాకినాడ సినిమా టీజర్‌ను జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు కూడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లాంచ్ చేశారు. టీజర్ లాంచ్ అనంతరం తుమ్మల బాబు మాట్లాడుతూ బెట్టింగ్ గ్యాంగ్ కేరఫ్ కాకినాడ టీజర్ చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. గతంలో డైరెక్టర్ సత్య సలాది స్థానిక నటీనటులతో నిర్మించిన వారెవ్వా జతగాళ్ళు సినిమా విజయవంతం చేయడం జరిగిందని, ఇప్పుడు రెండవ సినిమా బెట్టింగ్ గ్యాంగ్ కేరాఫ్ కాకినాడ టీజర్ చూసిన తర్వాత ఇది చాలా అప్డేట్ ఫిలిం అనిపించిందన్నారు. ఈ సినిమా కథ కాకినాడ వాటర్ సిపోర్టు కేంద్రంగా జరుగుచున్న ఆయిల్ మాఫియా, రైస్ మాఫియా పోర్టు కేంద్రంగా వివిధ దేశాలకు ఎగుమతులు జరుగుతున్నాయని, డ్రగ్స్, క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత చెడిపోతుందని, ఇలాంటి సందేశాత్మక చిత్రాలను ప్రజలందరూ ఆదరించాలని, ఇలాంటి మంచి చిత్రాన్ని అందిస్తున్న డైరెక్టర్ సత్య సలాది, ప్రొడ్యూసర్స్ పిట్ట మణిరాజు, సలాది శ్రీనివాసు బాబు, ఇతర నటీనటులకు, సినిమా యూనిట్ కి అభినందనలు తెలియజేశారు డైరెక్టర్ సత్య సలాది మాట్లాడుతూ ఈ చిత్రంలో ముఖ్య తారాగణం హీరోయిన్ ఎలిసా గౌస్, ఐటమ్ సాంగ్ ఖుషి యాదవ్, హీరో జెన్యూన్ స్టార్ లక్ష్మణ్, మెయిన్ విలన్ సలాది శ్రీనివాస్ బాబు, నీలం రమేష్, ఆది వంశీ, ఇతర నటీనటులు నటిస్తున్నారన్నారు. సత్య సలాది కథ వివరిస్తూ వారాహి యాత్రలో కొణిదల పవన్ కళ్యాణ్ కాకినాడలో ఇచ్చిన స్పీచ్ ని ఇన్స్పిరేషన్ గా తీసుకుని ఈ కథపై పెద్ద స్థాయిలో రీసెర్చ్ చేసి కథ రాయడం జరిగిందని, కథ చాలా అద్భుతంగా వచ్చిందని, ఫుల్ యాక్షన్ సస్పెన్స్ డ్రిల్లింగ్ కామెడీ సెంటిమెంట్ రొమాంటిక్ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆదరించడానికి ముస్తాబవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ స్టేట్ ప్రెసిడెంట్ పిట్ట వరప్రసాద్, బడుగు బాబీ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి పిట్ట జానకి రామారావు, పెద్దాపురం పట్టణ జనసేన నాయకులు, కరణం కామేశ్వరరావు, డాక్టర్ సబ్బెల్ల శ్రీను, బిక్కిన కుమార్, ఆది వంశి, తదితరుల సమక్షంలో బెట్టింగ్ కేరాఫ్ కాకినాడ టీజర్ రిలీజ్ పండగ వాతావరణం తలపించింది.

గురుకుల టీచర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

- గిరిజన విద్యార్థుల చదువులు కాపాడాలి - సిపిఎం డిమాండ్

చింతూరు,మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా గిరిజన రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ టీచర్స్‌వారి యొక్క న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నారని, దానితో ఆపాఠశాల కళాశాలలో చదువుతున్నటువంటి గిరిజన విద్యార్థులు చదువులు పాడైపోతున్నాయని ప్రభుత్వం తక్షణమే గురుకుల టీచర్ల పట్ల నిర్లక్ష్యం వీడి వారి న్యాయమైన సమస్యలు పరిష్కారం దిశగా ఆలోచన చేసి, గిరిజన విద్యార్థుల చదువులు, వారి భవిష్యత్తు కాపాడాలని సిపిఎం పార్టీ చింతూరు మండల కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ ఎర్రంపేట, కోతులు గుట్ట గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో ఈ నాలుగు మండలాల సంబంధించినటువంటి గిరిజన విద్యార్థుల చదువును అభ్యసిస్తున్నారని అన్నారు. ఈ విద్యాసంస్థల్లో ఉన్న టీచింగ్ సిబ్బందిలో ఒక ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మినహాయించి మిగతా అందరూ అవుట్సోర్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వీరికి అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వారితో సమానంగా వేతనాలు లేవని, దానితో వారితో పాటు సమానంగా పనిచేస్తున్న మాకు సమాన వేతనాలు ఇవ్వాలని గత 20 రోజుల నుండి ఈ సిబ్బంది సమ్మె చేస్తున్నారని అన్నారు. శ్రమదోపిడి విపరీతంగా చేస్తూ పాలకుల మారుతున్న వీరి జీవితాలు మాత్రం మారడం లేదని ఉన్నత న్యాయస్థానాలు కూడా సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని తీర్పులిస్తున్న ప్రభుత్వాలు వాటిని బేకాతరు చేస్తున్నాయని విమర్శించారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు సిలబస్‌లు పూర్తికాక వారి చదువులు నష్టపోతున్నారని ప్రభుత్వం విద్యారంగం పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. ఒక పక్క గురుకుల విద్యాసంస్థల్లో టీచర్లు లేక విద్యార్థులు చదువుకు దూరం అవుతు ఉంటే మెగా పేరెంట్స్ మీటింగ్ పెట్టి విద్యార్థుల చదువుల పైన తల్లిదండ్రులకు ఏం సమాధానం చెప్తారని దుయ్యాబట్టారు.

మెగా పేరెంట్స్ మీటింగ్ లలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ విద్యార్థుల చదువుల పరిస్థితిపై ప్రభుత్వాలను, అధికారులను ప్రశ్నించాలని తెలియజేశారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇచ్చి బెదిరించడం ప్రభుత్వానికి సరైనది కాదని, ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చిన కార్మికులు ఉద్యోగుల పట్ల ప్రభుత్వ తీరు మారడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ టీచింగ్ సిబ్బందిని కాంట్రాక్ట్ వ్యవస్థలోకి మార్చి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించి, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని, గిరిజన విద్యార్థుల భవిష్యత్తును వారి చదువులను కాపాడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం నాయకులు సీసం సురేష్, ఎర్రంశెట్టి శ్రీనివాస్, పోడియం లక్ష్మణ్, పట్రా రమేష్, బిరబోయిన దిలీప్, కారం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యదేవుని దర్శించుకున్న శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శనార్థం రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సమేతంగా స్వామివారి సన్నిధికి విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు ఈవో వేంద్ర త్రినాధరావు, చైర్మన్ ఐ.వి రోహిత్, ఆలయ ప్రధాన అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఈవో త్రినాధరావు, చైర్మన్ ఐ.వి.రోహిత్ శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

జెఎన్టీయుకెలో డ్రోన్ డెవలప్‌మెంట్ అనే అంశంపై వర్క్‌షాప్

కాకినాడ, మేజర్ న్యూస్ : డ్రోన్ టెక్నాలజీ అభివృద్ధి మరియు కృత్రిమ మేధస్సుతో డ్రోన్ పరిశ్రమను అనుసంధానం చేయడం వంటి రంగాలలో సిఎస్ఈ, మెకానికల్, ఈఈఈ, ఈసిఈ మరియు ఏవియానిక్స్ విద్యార్థులకు ప్రయోగాత్మక అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో జెఎన్‌టియుకె ప్రాంగణంలో సెనేట్ హాలు నందు ఐటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ట్రాన్‌టెక్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో శుక్రవారం ఉదయం డ్రోన్ డెవలప్‌మెంట్ అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఐటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొ. ఏ.ఎస్.ఎన్.చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశానికి డ్రోన్ రాజధానిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థలు డ్రోన్ టెక్నాలజీపై విద్యార్థులకు ప్రయోగాత్మక అనుభవాన్ని అందించడం జరుగుతుందన్నారు. జెఎన్‌టియుకె యూనివర్శిటీ విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా జెఎన్‌టియుకెలో ఎకానమీ-ప్రైసింగ్ క్వాడ్‌కాప్టర్ డ్రోన్‌ను అభివృద్ధి చేయడానికి ఐటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు డ్రోన్ బిల్డింగ్, డ్రోన్ ప్లయింగ్, డ్రోన్ కాన్ఫిగరేషన్ తదితర అంశాలపై పూర్తి అవగాహన ఏర్పడుతుందన్నారు. వినూత్న ఆలోచనలతో సమాజానికి ఉపయోగపడే డ్రోన్‌లను రూపొందించేందుకు ముందుకు రావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశలో సరికొత్త నైపుణ్యాలను అందిపుచ్చుకుంటే ప్రపంచం అంతా మీకోసం ఎదురుచూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ప్రొ.వి.శ్రీనివాసులు, ట్రాన్‌టెక్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి సోహన్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో ఉపాధ్యాయుడి సస్పెన్షన్

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : పి.గన్నవరం మండలం నాగుల్లంక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు(ఎంటీఎస్)గా పనిచేస్తున్న పిండి శ్రీనివాస్‌ను విధుల నుంచి సస్పెండ్ చేయడం జరిగింది. ఈ నెల 4వ తేదీ పాఠశాలలో బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సదరు ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదైంది. ఈ మేరకు మండల విద్యాశాఖాధికారి ఇచ్చిన నివేదిక ప్రకారం సదరు ఉపాధ్యాయుడిని ఈ నెల 4న విధుల నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని . కొనసేమ జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.

ఎపిఎన్జీవో హెూంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు ఘననివాళి

కాకినాడ, మేజర్ న్యూస్ : భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కాకినాడ ఏ.పి.ఎన్.జి.జి. ఓ హెూం నందు జరిగిన కార్యక్రమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ.పి.ఎన్.జి.జి.ఓ అసోసియేషన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ మోహనరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకట కృష్ణ, సంయుక్త కార్యదర్శి ఎన్.ఎం.కే.జి.ప్రసాద్, కాకినాడ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సత్తిరాజు, రామకృష్ణ, కాకినాడ తాలూకా కార్యవర్గ సభ్యులు, మరియు మహిళ విభాగం చైర్ పర్సన్ బి.సుజాత పాల్గొన్నారు.

బావి సత్యనారాయణను పరామర్శించిన తెలుగుదేశం నాయకులు

చింతూరు, మేజర్ న్యూస్ : వి.ఆర్.పురం మండలంలోని రాజుపేటకాలని గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, బావి సత్యనారాయణ ను శుక్రవారం మండల తెలుగుదేశం నాయకులు పరామర్శించారు. సత్యనారాయణకు ఇటీవల గుండెకు శాస్త్ర చికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న నాయకులు బాధితుడి ఇంటికి వెళ్ళి పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ముత్యాల రామారావు, బీరక సూర్యప్రకాశరావు, బొర్రా దుర్గారావు, ఐటిడిపి కన్వినర్ ముత్యాల సిద్దు, ముత్యాల శేఖర్, శంకర్, బిజెపి నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో కొనసాగుతున్న 'రంగురాళ్ళ' తవ్వకాలు

- ప్రమాదకరంగా మారిన క్వారీలు
- ప్రమాదాలు పొంచివున్నా పట్టించుకోరా?

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని అడ్డతీగల మండలం పరిధిలోని అటవీ ప్రాంతంలో రంగురాళ్ల తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. రంగురాళ్ల క్వారీలు ప్రమాదకరంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలంలోని మల్లవరం మామిళ్ళు గ్రామానికి అనుకుని ఉన్న అటవీ ప్రాంతం సరిహద్దుల్లో తిరుపతమ్మ క్వారీలో అక్రమ రంగురాళ్ల త్రావ్వకాలు జోరుగా జరుగున్నాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఆ క్వారీలో రంగురాళ్ల తవ్వకాలు జరుపుతున్నా రెవిన్యూ, పోలీస్, అటవీ శాఖలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈ క్వారీ ఆ గ్రామానికి చెందిన తిరుపతమ్మ అనే గిరిజన మహిళకు చెందిన పట్టా భూమికి, పారెస్ట్ భూమికి సరిహద్దుల్లో ఉందన్నారు. ఆ ప్రాంతంలో రంగురాళ్ళు లభ్యమవుతున్నాయనే విషయం తెలుసుకుని నర్సీపట్నం ప్రాంతానికి చెందిన దళారీ శ్రీను అనే గిరిజనేతరుడు దుప్పులపాలెం గ్రామానికి చెందిన ఒక ట్రైబ్ ను బినామీగా పెట్టి, అతని పేరున కొనుగోలు చేసి, జల్లూరు, దుప్పలపాలెం, తుంగమడుగుల, వేటమామిడి గ్రామాలకు చెందిన కొందరి వ్యక్తులను ముఠాగా చేసి ఆ ప్రాంతంలో కాపలా పేరుతో రాత్రి సమయంలో అక్రమ రంగురాళ్ళ త్రావ్వకాలు

జరిపిస్తున్నాడన్నారు. ఆ క్వారీ 10 అడుగుల నిలువున పెద్ద గొయ్యి ఉండి, లోపలికి పెద్ద సొరంగంతో ప్రమాదకరమైన స్థితిలో ఉందని, ఆ క్వారీ కూలబడిపోతే లోపల త్రవ్వకాలు చేస్తున్న వ్యక్తులు చనిపోతారని, అందువలన ఆ వ్యక్తులపై ఆధారపడిన ఆ కుటుంబాలు రోడ్డు మీద పడతాయన్నారు.

గతంలో అనేక రంగురాళ్ల క్వారీలలో ఇలాంటి ప్రమాదాలు చాలా జరిగాయని, ఆ ప్రమాదల్లో అనేకమంది వ్యక్తులు చనిపోయారని, ఇలాంటి ప్రమాదాలు మరలా పునరావృతం కాకుండా చూడాలన్నారు. రంగురాళ్ల తవ్వకాలు వల్ల అటవీ ప్రాంతంలో పచ్చని చెట్లు నాశనం అవుతున్నాయని, ఈ విషయంలో రెవిన్యూ, పోలీస్, పారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే దళారీ శ్రీనుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రంగురాళ్ల అక్రమ త్రవ్వకాలు చట్ట విరుద్ధం కాబట్టి భూ పట్టా మార్చిడి జరగకుండా రెవిన్యూ అధికారులు నిలుపుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు, పీఠ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘననివాళి

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ప్రపంచ మేధావి భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని మెరక వీధి అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా మునిసిపల్ ఛైర్పర్సన్ భావన రత్నకుమారి పట్టణ సిఐ పి.విశ్వం రిటైర్ ఉద్యోగ సంఘ నాయకులు పెనుమాక జయరాజు లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పెద్ద రాజ్యాంగం అంబేద్కర్ మనకు అందించారని విద్యార్థుల అయనను ఆదర్శంగ తీసుకోని ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. మన జీవితాంతం అంబేద్కర్ కు రుణపడి ఉండాలని కోరారు. పెనుమాక జయరాజు మాట్లాడుతూ రాజ్యాంగం అమలు చేయడం లో పాలక పక్షం శ్రద్ధ చూపాలని పేదరిక నిర్మూలన కు కృషి చేయాలని కోరారు. బొంత శ్యామ్ రవిప్రకాష్ మాట్లాడుతూ పేదరికం అనుభవిస్తూ కూడా తనజాతి విముక్తి కొరకు అహర్నిశలు కృషి చేసారని అంబేద్కర్ అన్నివేళలా సహకారం అందించిన రమబాయ్ త్యాగాలు మరువలేనివని కొనియాడారు. పౌష్టికహారం లోపం వల్ల 4గురు పిల్లలు మరణించిన ఏమాత్రం లెక్క చేయకుండా తనజాతివిముక్తి కొరకు పాల్పడిన మహనీయురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. చిట్టీరాజు, మసా.ఆనంద్ యం.బంగారురాజు, కన్నెం మురళీ, తరిపే బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

- నివాళులర్పించిన పిఠాపురం వైస్సార్సీపీ ఇంచార్జి వంగా గీత

పిఠాపురం, మేజర్ న్యూస్ : మహనీయుడు, మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా... పిఠాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వంగా గీతా విశ్వనాథ్ ఘన నివాలర్పించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వంగా గీత మాట్లాడుతూ... అంబేద్కర్ తన చిన్నతనం నుండి కుల వివక్ష, అంటరానితనం లాంటి ఎన్నో దురాగతాలను భరించి, భారత దేశంలో అత్యంత ఉన్నత స్థాయికి ఎదిగి, మహనీయుడిగా కీర్తింపబడ్డారని, ఎన్నో కష్టాలను భరించి ఎన్నో ఉన్నతమైన విద్యను అభ్యసించారని అన్నారు. అట్టడుగు బడుగు బలహీనవర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేసి వారికోసం పనిచేశారని, భారత రాజ్యాంగాన్ని రచించి రాజ్యాంగ నిర్మాత అయ్యారని అన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పేద, దళిత, బడుగు, బలహీన వర్గాలకు అన్ని విధాలా అండగా నిలిచారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే... విజయవాడ నడిబొడ్డున స్వరాజ్ మైదానంలో ఆంధ్రులు అందరూ గర్వించే విధంగా... 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించి దేశానికే ఆదర్శంగా నిలిచారని, మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మహనీయుడు అంబేద్కర్ ఆశయ సాధన కోసం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరం కలిసికట్టుగా పనిచేసే మరొక సారి వైయస్ఆర్సీపీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతి, అసమానతలు, వివక్షకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలి

- ఆల్ ఇండియా జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : పిడిఎస్యు 50 వసంతాల విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తి సభకు పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు అధ్యక్షత వహించారు. ఈ సభకు ప్రధాన వక్తలుగా పి.డి.ఎస్.యు ఆల్ ఇండియా జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ, ఏపీటిఎఫ్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రామచంద్రరావు, యుటిఎఫ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు చీకట్ల వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ పిడిఎస్యు విద్యార్థి సంఘం 70 వ దశకంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సమానత్వం కోసం ప్రపంచవ్యాప్తంగా పోరాడుతున్న విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తితో 1974లో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా జార్జిరెడ్డి, జంపాల, చంద్రశేఖర్ ప్రసాద్ ల నాయకత్వంలో ఏర్పడి దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలను నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో మెడికల్ కాలేజీల ఏర్పాటును వ్యతిరేకించి ప్రభుత్వాలను గద్దె దింపిన చరిత్ర ఈ రాష్ట్రంలో పి.డి .ఎస్.యు కు మాత్రమే ఉందని అన్నారు. పేద, దళిత, గిరిజన, వెనుకబడిన, అణగారిన వర్గాల విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్షిప్స్, పెంపు కొరకు రాజీలేని పోరాటాలు నిర్మించి విద్యార్థుల హక్కులను సాధించిన ఘనత పి.డి.ఎస్.యు సంఘానికి ఉందని అన్నారు. సమాజంలో అంతరాలు తొలగిపోవాలంటే మనుషులందరికి ఒకే రకమైన సమానమైన శాస్త్రీయ విద్యా విధానం కావాలని పీ.డీ.ఎస్.యు తన లక్ష్యంగా ఎంచుకొని గత 50 ఏళ్లుగా పని చేస్తున్నదని అన్నారు.

పి.డి.ఎస్.యు రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.భీమశంకరం, పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు వి.చిట్టిబాబు సభలో మాట్లాడుతూ విద్యారంగంలో ప్రపంచీకరణ ఆర్థిక విధానాలు దేశంలో అమలు చేయడం వలన విద్యార్థులకు సామాజిక స్పృహ లేకుండా పోతున్నదని, కార్పోరేట్ విద్యావ్యవస్థ పెరిగి కేవలం విద్యార్థులు బహుళ జాతి సంస్థలకు సేవకులుగా మారి పనిచేస్తున్నారని అన్నారు. విద్యలో సామాజిక అంశాల తొలగింపు వల్ల సమాజం సంక్షోభంలోకి కూరుకుపోతున్నదని, ఈ రకమైన సామాజిక సమస్యలకు పరిష్కారం చూపే విధంగా పి.డి.ఎస్.యు విద్యార్థులను సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి అనేక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. పి.డి.ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాను ప్రసాద్,అరుణోదయ కళాకారుడు శ్రీను తదితరులు ప్రసంగించారు.ముందుగా మెయిన్ రోడ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. రాజగోపాల్ సెంటర్, అక్కడనుండి కామ్రేడ్ చెలికాని రామారావు స్మారక భవనం వరకు వందలాది మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన, అమర వీరుల జెండా ఆవిష్కరణ, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాను ప్రసాద్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబటి కృష్ణ, చింతా రాజారెడ్డి, కరిపోతుల నవీన్, వీర, శైలజ, జ్యోతి, సంధ్య, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆశయ సాధనకు కృషి చేయాలి

సామర్లకోట, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని వైఎస్ఆర్సిపి పెద్దాపురం నియోజవర్గం ఇంచార్జ్ దవులూరి దొరబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజెస్ తదితరులు సామర్లకోట పట్టణ పరిధి అల్లూరి సీతారామరాజు పార్కు సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. బ్రిటిష్ పేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా బ్రౌన్ పేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పిట్టా సత్యనారాయణ సంఘ కార్యదర్శి లింగం శివప్రసాద్, ఉపాధ్యక్షులు అందుగుల రాధాకృష్ణ, జివి రాఘవ్ మాస్టారు, అందుగుల జార్జి చక్రవర్తి, సలాది వెంకటేశ్వరరావుపిట్టా చంద్ర శేఖరు, గొల్లపల్లి కామరాజు తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహ మునకు పూలమాలలు వేసి, మౌనం పాటించి నివాళులర్పించారు.

మున్సిపల్ కార్యాలయంలో ఓపెన్ ఫారం

- పాల్గొన్న కమీషనర్, టిపిఓ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో మున్సిపల్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఓపెన్ ఫారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ పద్మావతి తెలుపుతూ టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి సమస్యలు ఏమైనా ఉంటే ప్రతీ శుక్రవారం నిర్వహించే ఈ ఓపెన్ ఫారంలో ధరఖాస్తు చేసుకోవచ్చునని పట్టణ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ చింతా ఫణికుమార్, టిపిఎస్ శ్రీరమ్య, సీనియర్ మున్సిపల్ లైసెన్స్‌డ్ ప్లానర్ పచ్చిపాల చంద్రకుమార్, పలువురు మున్సిపల్ లైసెన్స్‌డ్ ప్లానర్‌లు, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై ప్రభుత్వం కక్ష

- ఆదివాసి సంక్షేమ పరిషత్ విమర్శ

కూనవరం, మేజర్ న్యూస్ : వ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకులాలలో 1700 మంది అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు పని చేస్తున్నారు. వాళ్ళు లేనిదే గిరిజన గురుకులాలు లేవు అని. వాళ్ళ చేత వెట్టి చాకిరీ చేయిస్తున్న ప్రభుత్వము కనీసం సరిరైన వేతనం ఇవ్వడం లేదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ (274/16)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను అన్నారు. గతం సుప్రిమ్ కోర్టు కూడా కనీస పనికి కనీస వేతనం ఇవ్వాలి అని ఉత్తర్వులు కూడా ఉన్నాయి అని అన్నారు. ప్రస్తుతం గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు వేతనాలు సరిపోక ఇల్లు గడవని పరిస్థితి అని అన్నారు. 10 సంవత్సరాలనుండి నుండి పని చేస్తున్న వారు కూడా అంతే జీతం తీసుకుంటున్నారు ఎదో ప్రభుత్వము మారినప్పుడు దల్ల వాళ్ళకు న్యాయం జరుగుతుంది అని ఆశాభావం తో ఉన్నారు కానీ మొన్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మాటలు తరువాత ఆ నమ్మకం కూడా పోయింది అన్నారు. ప్రభుత్వము తీయబోయే వీళ్లంతా సెలెక్ట్ అవుతారు మిగిలిన వాల్లని ప్రత్యామ్నాయం చూస్తాం అనడం హాస్యాస్పదం అన్నారు. ఇప్పటికి అయినా గిరిజన గురుకులాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు లను కనీసం ఔట్సోర్సింగ్ నుండి కాంట్రాక్టు పద్ధతి లో కి తీసుకొని వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు స్కూల్, కాలేజీలో లేకపోవడం తో ఆదివాసీ విద్యార్థుల విద్య అగమ్య గోచరంగా మారింది అని అన్నారు. అదే ఏ అగ్రవర్ణ పాఠశాలలో, కళాశాలలో ఇలాంటి పరిస్థితి ఉంటే ప్రభుత్వము ఇలాగే నిమ్మకు నీరెత్తినట్టు ఉంటుందా? అని ప్రశ్నించారు. ఆదివాసీ విద్య సంస్థలు కాబట్టే ఈ నిర్లక్ష్యం అని అన్నారు. గిరిజన గురుకులాల్లో ఉన్న 1700 మంది ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు పై ఆదివాసీ సంక్షేమ పరిషత్ (274/16) తరుపున గత నెల 27న జాతీయ కమిషన్‌కి పిర్యాదు చేశామని దానిపై 30 రోజుల్లో నివేదిక సమర్పించాలి అని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ గార్కి నోటీస్ జారీచేయడం కూడా జరిగింది అని తెలియజేశారు. ప్రభుత్వం మొండి పట్టు వీడి దిగి వచ్చి వారి డిమాండ్ లు నెరవేర్చకుంటే ఈ ఉద్యమం మరింత ఉధృతం అవుతుంది అన్నారు.

కబడ్డీ పోటీలకు ఎంపికై వెళుతున్న వారికి క్రీడా దుస్తులు అందజేత

సామర్లకోట, మేజర్ న్యూస్ : 71వ అంతర్ జిల్లాల స్త్రీలు, పురుషులు కబడ్డీ పోటీలకు ఎంపికై వెళుతున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్త్రీలు, పురుషులకు టీమ్ లకు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, తెదేపా వాణిద్య విభాగం కన్వీనర్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్(చిన్ని) క్రీడాదుస్తులు అందజేశారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ నాయకులు కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలకు బయలుదేరుతున్న సందర్భంగా రవిచంద్ర ప్రసాద్ క్రీడాకారులను ప్రోత్సాహిస్తూ ఈ క్రీడా దుస్తులను అందజేశారు. పోటీల్లో పాల్గొని విజయంతో తిరిగి రావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ కోచ్‌లు, పురుష, మహిళా టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

వాడవాడలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

రౌతులపూడి, మేజర్ న్యూస్ : మండల గ్రామాల్లో వాడ వాడల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.రెవెన్యూ కార్యాలయాలు మరియు ఎస్సీ బాలుర వసతి గృహము వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పీఈటి మాస్టర్ బర్రే రాజేశ్వరి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.దేశ స్వాతంత్ర పోరాటంలో ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు.అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రను ప్రతీ భారతీయుడు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు.ఈరోజున భారతీయులందరూ ఎంతో స్వేచ్ఛగా బ్రతుకుతున్నాం అంటే డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వల్లేనని వార్డిన్ గంటిమళ్ల అప్పారావు అన్నారు. స్థానిక మార్కెట్ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పీఈటి మాస్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతని అన్ని వర్గాల ప్రపంచమంతట నిర్వహించడం జరుగుతుందన్నారు. దేవుడు మనకు జీవన పోస్తే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎలా జీవించాలో రాజ్యాంగాన్ని మన ముందు ఉంచారని గుర్తు చేశారు. అన్ని వర్గాల వారికి అన్ని మతాల వారికి సమాన హక్కులు కల్పించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సూచించారు.ప్రతి తల్లిదండ్రులు అంబేద్కర్ జీవిత చరిత్రను తమ పిల్లలకు తెలియ పరచాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,కార్మికులు ఉద్యోగ సంఘాలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడులలో 400 లీ.బెల్లపు ఊట ధ్వంసం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని గండేపల్లి మండలంలోని సూరంపాలెం గ్రామంలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 400 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్తంతో ఎమ్మెల్యే చిత్రపటం

- అభిమానాన్ని చాటుకున్న జగదీష్

అనపర్తి, మేజర్ న్యూస్ : అభిమానానికి వెలకట్ట లేము. అభిమానానికి హద్దులు ఉండవు, అవధులు ఉండవు అనడానికి నిదర్శనం ఈ సంఘటన. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పై మండలంలోని లక్ష్మీ నరసాపురం గ్రామానికి చెందిన అనకాపల్లి జగదీష్ కు ఉన్న అభిమానం మాటల్లో చెప్పలేం. జగదీష్ తన రక్తంతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చిత్రపటాని వేయించి తన అభిమానాన్ని చాటుకున్నారు. జనసేన నాయకులు జగదీష్‌కు కూటమి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అంటే అమితమైన ఇష్టం, అభిమానం. అభిమానాన్ని జగదీష్ తన రక్తంతో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చిత్ర పటాన్ని వేయించి గోదావరి జిల్లాల జనసేన పార్టీ సమన్వయ కర్త రావాడ నాగు, లక్ష్మీనరసాపురం గ్రామ జనసేన నాయకులు సోము చేతుల మీదుగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి అందజేశారు. అభిమానులే నాకు శ్రీరామరక్షా అని ఎమ్మెల్యే అన్నారు. ఇంతటి అభిమానాన్ని చాటిన జనసేన నాయకులు అనకాపల్లి జగదీష్ కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

సామాజిక న్యాయం కోసం పోరాడిన మహా వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్

– ఆర్డీఓ శ్రీరమణి

పెద్దాపురం, మేజర్ న్యూస్ : డా.బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కె.శ్రీరమణి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ కె.శ్రీరమణి డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి, సామాజిక న్యాయం కోసం పోరాడిన డా.అంబేద్కర్‌ను స్మరించుకోవలసిన ఆవశ్యకత ఉందని, ఆమె తెలిపారు. అలాగే అంబేద్కర్ కలలు గన్న సమానత్వ సామాజాన్ని సాధించడంలో ప్రతీ ఒక్కరి బాధ్యతను ఆమె గుర్తు చేస్తూ ఆయన ఆశయాలు నెరవేర్చడానికి కృషి చేయాలని ఆర్డీఓ శ్రీరమణి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు, డిటి ఎం.వి.వి.భానుకుమార్, డివైఎస్ఓ ప్రసాద్, సిసి రమేష్‌కుమార్, సత్తిబాబు, నారాయణ, విజయకుమారి, దయానందరాజు, రాధ, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓదార్పు ప్రార్థన మందిరంలో మహిళలకు చీరలు పంపిణీ, ఆత్మీయవిందు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి ఓదార్పు ప్రార్థన మందిరంలో పేద మహిళలకు శుక్రవారంచీరలు పంపిణీ చేశారు. బస్టాండ్ దగ్గరలో ఉన్న ఓదార్పుప్రార్థ నా మందిరవార్షికోత్సవ పండుగను పురస్కరించుకొని దైవజనులు నిర్వహకులు సుజనా కుమారి, యెహోషివాలు చేతులు మీదగా మహిళలకు చీరలు అందజేశారు. దైవజనులు కిషోర్, దానియేలు, దేవిడ్ రాజులు బైబిల్ అధ్యయనంలో ఉన్న వాక్యాలు బోధించారు. ప్రభువైన ఏసుక్రీస్తు బైబిల్ లోచెప్పిన విధంగా ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో నడుచుకొని ప్రభువు ఆశీస్సులు పొందాలన్నారు. అనంతరం నిర్వహకులు ప్రార్థన మందిరం ప్రాంగణంలో ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. విశ్వాసకులతోపాటు బంధువులు స్నేహితులు ప్రేమ విందు స్వీకరించారు.

ప్రయాణీకులకు లయన్స్ సేవలు అద్భుతం

రాజమండ్రి, మేజర్ న్యూస్ : ఐదు రోడ్ల జంక్షన్ నందం గనిరాజు సెంటర్ నందు గొల్లపూడి వీరస్వామి సన్ బుక్ పబ్లిషర్స్‌గొల్లపూడి వీర వెంకట రమణమూర్తి అధినేత సహకారంతో సుమారు రెండు లక్షల వ్యయంతో నిర్మించిన బస్సు షెల్టర్ ను అతిరథ మహారథుల చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. బస్ షెల్టర్ ప్రారంభోత్సవమునకు ముఖ్యఅతిథిగా లైన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఈశ్వర్ కుమార్, గౌరవ అతిథిగా రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ, లైన్స్ వైస్ గవర్నర్ లయన్ చీట్నీడి శ్రీనివాస్, లయన్స్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మాటూరి మంగతాయారు, లయన్స్ రీజినల్ చైర్ పర్సన్ ముదునూరి వాణిశ్రీ, గెస్ట్ ఆఫ్ హానర్‌గా లయన్ జోన్ చైర్ పర్సన్ తుమ్మిడి అరుణ్ కుమార్, ప్రాజెక్టు చైర్ పర్సన్‌గా గ్రంధి వెంకటేశ్వరరావు, రాజమండ్రిలో వున్న అన్ని లయన్స్ క్లబ్ సభ్యులు అందరూ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. తొలుత క్లబ్ అధ్యక్షులు మద్దుల వి ఎస్ ఎస్ రామగుప్త స్వాగతం పలుకగా ట్రెజరర్ రాఘవరావు క్లబ్ తరపున అతిథులందరికి సత్కరించి జ్ఞాపికలు అందచేసారు. లయన్స్ క్లబ్ రాజమండ్రి సంధానకర్తగా గ్రంధి లక్ష్మీ వసంతకుమారి వ్యవహరించారు. దాత గొల్లపూడి వీర వెంకటరమణ మూర్తి మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమంలో ఈ సదవకాశం

ఇచ్చినందుకు కృతజ్ఞతలు అని తెలిపారు. లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ 61 సంవత్సరాల చరిత్ర కలిగిన లైన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహించడం నా గవర్నర్‌షిప్‌లో చాలా ఆనందదాయకంగా ఉన్నదని అన్నారు. వైస్ గవర్నర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం క్లబ్బు మా డిస్ట్రిక్ట్‌లో ప్రథమమైన క్లబ్ అని వారు చేసే అన్ని కార్యక్రమాలు అన్ని లయన్స్ క్లబ్‌లకు మార్గ దర్శకంగా ఉంటుందన్నారు.

రాజమహేంద్రవరం డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం చేసే కార్యక్రమాలను చాలా చూసాయని భవిష్యత్తులో ఏ కార్యక్రమం

తలపెట్టిన మున్సిపల్ కార్పొరేషన్ తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ దాసు ఇతర ఆటో సంఘ సభ్యులు ఇటువంటి బస్సు షెల్టర్ మాకు పక్కగా ఉండటం యాత్రికులకు మాకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని ఇకపై ఈ యొక్క బస్సు షెల్టర్ నిర్వహణా భాధ్యత ను మేము జాగ్రత్తగా చూసుకుంటామని అన్నారు. ప్రక్కనే ఉన్న పార్కు నందు వృక్షో రక్షిత రక్షితః అని చెట్లు నాటడం జరిగింది. కార్యక్రమానికి కొల్లూరు గోపాలకృష్ణ, రవి, లైన్ బుచ్చిరాజు, వెంకటేశ్వర్లు, మెహం, నారాయణ్, జయశ్రీ, మాధవరావు, భాస్కరరావు, గౌరీ, లైన్ కొయ్యన కుమారి తదితర ప్రముఖులు వచ్చి అభినందించిరి.

రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్‌కి ఘనమైన నివాళి

పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే డా.బి.అంబేద్కర్‌కు మనమిచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం మండల కార్యదర్శి డి.క్రాంతికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం, సిఐటియు కార్యకర్తలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, సిరపురపు శ్రీనివాస్, దారపురెడ్డి కృష్ణ, ఎన్.నరసింహమూర్తి, కె.అప్పన్న, వడ్డి సత్యనారాయణ, హనుమంతు, సుబ్బలక్ష్మీ, ఆర్.వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

మరిడమ్మ అమ్మవార్కి బంగారు,వెండి పుష్పాలతో పుష్పార్చన

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

డా.బి ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో అందరూ నడుచుకోవాలి

– ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి, మేజర్ న్యూస్ : భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో అందరూ నడుచుకోవాలని, ఆయన ఆశయాలే అందరికి స్ఫూర్తిదాయమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. భారతరత్న డా" బి.ఆర్.అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 75 సంవత్సరల క్రితం ముందు చూపుతో మనదేశ రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేద్కర్ అని, తదుపరి కాలములో రాజ్యాంగానికి ఎన్ని మార్పులు జరిగిన ఆయన రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి దిక్సూచిగానే ఉన్నాయని అన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి, యువతకు అంబేద్కర్ ఆదర్శంగా నిలిచారని, ఆయన సూచించిన అడుగుజాడల్లోని అందరూ నడుచుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల ఎన్డీఏ నాయకులు, అనపర్తి టౌన్ ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా లాంగ్ జంప్ కోర్టు ఏర్పాటు

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా క్రీడా మైదనంలో యూనిఫామ్ సర్వీస్ ఉద్యోగాలకు అవసరమైన ఫిజికల్ ఎగ్జాంకు సాధన చేస్తున్న అభ్యర్థులు సరైన్ లాంగ్ జంప్ కోర్టులేక ఇబ్బందులు పడుతున్నారు. వారంత కలిసి జిల్లా క్రీడ అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌ను సంప్రదించారు. డిఎస్‌డివో శ్రీనివాస్ సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ ను సంప్రదించారు. తక్షణం 45 వేల రూపాయలు ఖర్చు చేసి 4 లారీల గొర్రిపూడి ఇసును తీసుకువచ్చి లాంగ్ జంప్ కోర్టును సిద్ధం చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా డి.ఎస్.డి.ఒ. శ్రీనివాసక్కుమార్ మాట్లాడుతూ సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా క్రీడా మైదానాన్ని ఎంతో అభివృద్ధి చేసిన తలాటం హరీష్‌ను అభినందించారు. తలాటం హరీష్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగాలకు సాధన చేస్తున్నవారంతా మంచి ఫలితాలతో ఉద్యోగాలు సాధించి జీతంలో ఉన్నతంగా ఎదగాలన్నారు. యూనిఫామ్ సర్వీస్ ఉద్యోగాలకు సాధన చేస్తున్న వారంతా తము కోరిన వెంటనే లాంగ్ జంప్ కోర్టును అభివృద్ధి చేసిన ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీషకు కృతజ్ఞతలు తెలిపారు.

బహుజనవర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్వాప్నికుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

– శాసనసభ్యులు వనమాడి కొండబాబు

కాకినాడ, మేజర్ న్యూస్ : బహుజన వర్గాల ఆశాజ్యోతి సమసమాజ స్వాప్నికుడు, భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జగన్నాధపురం నరసింహారోడ్ కుంతీదేవి పేట నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు అంబేద్కర్ చిత్రపటానికి పేరాబత్తుల రాజశేఖర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాజ్యాంగంలో నాడు ఆయన కల్పించిన పౌరహక్కులు, ఆదేశిక సూత్రాలు నేటికీ, ఏనాటికీ ప్రజలకు రక్షణగానే నిలుస్తుంటాయిని, భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారని, అంబేద్కర్ గారు చూపిన మార్గంలోనే మనమందరం ముందుకు కొనసాగాలని అని కారణజన్ముడు,నిత్య చైతన్యమూర్తి బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చూపిన బాటలో, చేసిన బాసతో నిరంతరంగా ముందుకు సాగాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి శివకుమార్, కొల్లాబత్తుల అప్పారావు, సికోటి అప్పలకొండ, కె.వి.ఎస్.మూర్తి, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, పాలికి నాని, గదుల సాయిబాబా, తుమ్మల రమేష్, ఓమ్మి బాలాజీ, బచ్చు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ రాజేష్‌కు ఆర్థిక సహాయం

కొవ్వూరు, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న టి.రాజేష్ అనారోగ్య కారణంగా కిడ్నీ ఆపరేషన్ నిమిత్తం రాజమండ్రి గౌతమ్ యూరాలజీ హాస్పిటల్‌లో అడ్మిట్ చేయడం జరిగింది. హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం సహాయ ఫౌండేషన్ 2009 సివిల్ కానిస్టేబుల్స్ కలిసి లక్ష రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు కిషోర్, రాజేష్, రమణ, శ్రీనివాస్, వెంకటరమణ, రామారావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సెంటర్‌లో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

– పాల్గొన్న ఎమ్మెల్యే చినరాజప్ప, కుడా చైర్మన్ తుమ్మల

పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుకాపు కార్పోరేషన్ డైరెక్టర్ గెడ్డం పెదకాపు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఆలీ, టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ కొరిపూరి రాజు, యాళ్ళ వీరబాబు, బేదంపూడి సత్తిబాబు, కఠారి శ్రీను, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 186 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

– ఏవో చక్రధర్

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలో ఇప్పటి వరకు 186 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి చక్రధర్ తెలిపారు. జడ్డంగి, దూసర పాము, రాజవొమ్మంగి రైతు సేవ కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల బ్యాంకుఖాతాలో సొమ్ము జమ అవుతుందన్నారు. రైతుల దళారుల వద్ద మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకేంద్రాలు వద్ద విక్రయించాలన్నారు. రైతుల ఆరబెట్టిన ధాన్యం అమ్మడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. మండలంలో 6 రైతు సేవ కేంద్రాల వద్ద ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏవో చక్రధర్ పరిశీలించారు.

గోదావరి జలాలు అందకపోవటంపై నిరసన

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండలంలోని బొబ్బర్లంకలో నిర్మించిన మెగా రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా అయ్యే త్రాగునీరు ఆత్రేయపురం వాసులకు అందడం లేదు. దీంతో గ్రామస్తులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య 30 రోజులుగా ఉన్నా ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదు. శుక్రవారం యధావిధిగా తాగునీటి కోసం రాగా కుళాయి ద్వారా నీరు సరఫరా లేకపోవడంతో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రోజూ ఇలాగే వచ్చి వెనుతిరిగి వెళ్ళిపోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు కలగజేసుకుని త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

జెఎన్టీయుకెలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని జెఎన్‌టియుకె అధికారులు ఆయనకు ఘన నివాళులర్పించారు. జెఎన్‌టియుకె ఎస్సీ, ఎస్టీ లైజనింగ్ ఆఫీసర్ ఎం.కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ మాట్లాడుతూ అసమానతల భారతీయ సమాజాన్ని సంస్కరించి ప్రపంచంలో సగర్వంగా నిలబడేలా చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతామూర్తి మరియు రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ అని పేర్కొన్నారు. అట్టడుగు వర్గం నుండి ఉన్నతవర్గం వరకు ప్రతీఒక్కరికి ఉన్నతమైన విద్య అందాలన్నదే డా. బి.ఆర్.అంబేద్కర్ ఆకాంక్ష అని, ఉపాధ్యాయులుగా ఆయన ఆశయాలను నెరవేర్చి సమాజానికి ఉన్నతమైన పౌరులను అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కెవి.రమణ, డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, విభాగాధిపతులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురాళ్లపల్లి వారంతపు సంతలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన పోస్టర్లు

– వ్యతిరేక పోస్టర్లతో ర్యాలీ నిర్వహించిన ఆదివాసి యువజన సంఘం నాయకులు

చింతూరు,మేజర్న్యూస్ : చింతూరు, ఏడుగురాళ్లపల్లి చుట్టుపక్క గ్రామాల్లో మావోయిస్టు వారోత్సవాలకు వ్యతిరేకంగా పోస్టర్లు అంటించి, ర్యాలీ నిర్వహించారు. చింతూరు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో మావోయిస్టులు నవంబర్ 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు నిర్వహించే వారోత్సవాలకు వ్యతిరేకంగా, మావోయిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా అల్లూరి ఆదివాసి యువజన సంఘం మరియు గిరిజన అభ్యుదయ సంఘం లోనే గిరిజన యువకులు పోస్టర్లు అంటించారు. గిరిజనులకు ఉపయోగపడని మావోయిస్టుల వారోత్సవాలు వద్దు అని, అమాయక గిరిజనులను ఇన్ఫార్మర్ నెపంతో చంపుతున్నారు, అందుకే వారోత్సవాలు వద్దు అని, బస్సులను దహనం చేసి మాకు రవాణా సదుపాయం లేకుండా చేస్తున్నారు, అందుకే వారోత్సవాలు వద్దు, రోడ్లు వేస్తున్న యంత్రాలు కాల్చి ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ పేల్చి మమ్మల్ని అభివృద్ధికి దూరంగా బ్రతకమంటున్నారు, అందుకే వారోత్సవాలు వద్దు, మావోయిస్టులారా మీరు ఎక్కడ ఉంటే అక్కడ వినాశనం విధ్వంసం, ఎవరికోసం ఈ మావోయిస్టు వారోత్సవాలు, వారోత్సవాలని, వజ్రోత్సవాలని, మీ ఉచ్చులోనికి లాగొద్దు, సభలంటూ సమావేశాలు అంటూ మమ్ము వేధించవద్దు, స్థూపాలు కట్టాలని మీ పాపాల్లో మాకు పాలు పంచవద్దు. మీ దారికి రావాలని బెదిరించవద్దు, మా గిరిజనుల సహనం పరీక్షించవద్దు అన్నావో అన్న..అంటూ నినాదాలు చేశారు.

రత్నాల పేట అటవీ ప్రాంతంలో పులి పాదముద్రలు



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని రత్నాలపేట అటవీ ప్రాంతంలో పులి పాద ముద్రలు గుర్తించినట్లు ఫారెస్ట్ సెక్షన్ అధికారి బాలాజీ తెలపారు. గ్రామస్తుల సమాచారం మేరకు గురువారం రాత్రి అక్కడ ప్రజలను విచారిం చమన్నారు. శుక్రవారం ఉదయం జంతువు పాదముద్రలు వివిధ ప్రాంతాలలో చూడడం జరిగిందన్నారు. మారేడుబాక నుండి రత్నాల పేట మీదుగా దొడ్డు వాక లొద్దు నుండి జంతువు కొండ దిగిపోయినట్లు ఆనవాళ్లు కనిపించినట్లు బాలాజీ తెలిపారు. ఎఫ్ ఆర్ ఓ ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ఒంటరిగా అడవిలోకి వెళ్ళరాదని తెలియజేయడం జరిగిందన్నారు.

ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యొక్క 68 వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ప్రధాన సెంటర్‌లో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం సంఘ నాయకులు లాడే శ్రీనివాసరావు, చదలవాడ కృపాకర్, గ్రామీణ వైద్యులు డాక్టర్ సాగర్, నిమ్సి సెకండ్ హ్యాండ్ బైక్ షోరూం నిర్వాహకులు నక్క విజయరత్నం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యొక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, అంబేద్కర్ యొక్క అడుగుజాడల్లో మనము మరియు మన పిల్లల్ని నడిపించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సోడి మధుసూదన్ మాట్లాడుతూ అంబేద్కర్ అంటే ఏదో ఒక వర్గానికి చెందినవారు కాదని, మనం ఈరోజు అనుభవిస్తున్నటువంటి ప్రతి రిజర్వేషన్లు ఆనాడు ఆయన రాజ్యాంగంలో పొందుపరిచారు కాబట్టి ఈరోజు మనం ప్రతిఫలం అనుభవిస్తున్నామని, ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తదనంతరం దళిత సంఘం నాయకులు అంబేద్కర్ జోహార్, అంబేద్కర్ అమర్ రహే, వర్ధిల్లాలి అంబేద్కర్ ఆశయాలని పెద్ద ఎత్తున నినాదాలు ఇస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చింతూరు దళిత సంఘం నాయకులు,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నక్క రజిని కుమార్, అరవింద్ బాబు, జీవన్, ఆనంద్, కంటెం రమేష్, యువజన నాయకులు మెల్లెం నాగేంద్రబాబు, పండ కృష్ణయ్య మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ & రెగ్యులేషన్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

కాకినాడ,మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతోను మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం కోసం కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు మేరకు, కాకినాడ ఎస్‌డిపివో రఘువీర్ విష్ణు, కాకినాడ ట్రాఫిక్ 1& 2 ఇన్స్పెక్టర్లు యన్.రమేష్, డి.రామారావు మరియు 1-టౌన్ లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్ నాగ దుర్గారావుతో, కాకినాడ జగన్నాధపురంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థునిలకు ట్రాఫిక్ రూల్స్ & రెగ్యులేషన్ పైన, హెల్మెట్ వాడకంపైన మరియు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించినారు. సైబర్ నేరాలపైన మరియు విద్యార్దునులు తీసుకోవలసిన జాగత్త గురించి కాకినాడ ఎస్‌డిపివో రఘువీర్ విష్ణు, ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు మరియు 1930 కాల్స్ యొక్క ఉపయోగాలు గురించి (ఆన్‌లైన్ మోసాలు, పేక్ లోన్ మోసాలు, ఆన్‌లైన్‌లో జాబ్స్ /వర్క్, డిజిటల్ అరెస్ట్) మరియు "112 & 100 కాల్" యొక్క ఉపయోగాలు గురించి అవగాహనను విద్యార్థునిలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహనలో భాగంగా...మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయమై తమ కుటుంబసభ్యులకు మరియు తల్లితండ్రులకు తెలియజేయాలనీ, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన జరుగు ప్రమాదములు గురించి, జీబ్రా లైన్స్ లేని ప్రదేశములలో రోడ్డును ఏవిధంగా దాటాలి, ట్రాఫిక్ సూచనల వలన ఉపయోగములు, వాహనములను అతి వేగముగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. మీటింగ్ అనంతరం విద్యార్థినులు వారి యొక్క డౌట్స్, కెరీర్ పరంగా ఎలా ముందుకు వెళ్ళాలి, వారి యొక్క గోల్స్ ఎలా సహకారం చేసుకోవాలో అని, కాకినాడ ఎస్‌డిపివో ని అడిగిన తెలుసుకున్నారు.

లింగ నిర్ధారణ చేసే వారిపై కఠిన చర్యలు

- ఆర్డీవో ఎస్.మల్లి బాబు

కాకినాడ, మేజర్ న్యూస్ : గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మేనరిక వివాహాలు, బాల్య వివాహాలుపై ప్రజలకు అవగాహనా కల్పించాలని కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారి ఎస్.మల్లిబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్‌డీవో ఎస్.మల్లిబాబు అధ్యక్షతన సబ్ డిస్ట్రిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియెట్ అథారిటీ, డివిజన్ స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమంమ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆర్‌డీవో మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రధానంగా గర్భస్థ పిండం ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై పటిష్ట నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన 11 ప్రభుత్వ, 104 ప్రైవేటు మొత్తం 115 స్కానింగ్ సెంటర్ల ఉన్నాయన్నారు. వీటిపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ఏప్రిల్ నెల నుంచి నవంబర్ వరకు 8 డెకాయ్ ఆపరేషన్ల, 175 ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. పిండ లింగ నిర్ధారణ చట్టంపై గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ మేనరిక వివాహాలు, బాల్య వివాహాలుపై ప్రజలలో మరింత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆర్డీవో ఆదేశించారు. గ్రామస్థాయిలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు సంయుక్తగా గర్భిణీ స్త్రీ గృహాలను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. రెండు నెలలకు ఒకసారి నిర్వహించే డివిజన్ స్థాయి పీసీ,పీఎన్‌డీటీ సమన్వయ కమిటీలోని ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, అన్ని ప్రభుత్వ ప్రైవేటు స్కానింగ్ సెంటర్‌లోనూ పీసీ, పీఎన్డీటీ చట్టానికి సంబంధించిన బోర్డులను, వాల్ పోస్టర్లను, ధరల పట్టిక, ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-3365ను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఒక స్కానింగ్ సెంటర్ అడ్రస్ మార్పు, ఒక ఉద్యోగి మార్పు, ఒక మిషన్ యాడింగ్ కి సంబంధిచిన ప్రతిపాదనలు కమిటీ చర్చించి జిల్లా స్థాయి కమిటీ అమోదానికి పంపించడం జరిగినదని ఆయన వివరించారు.

డీఐవో డా. కే.వీ.సుబ్బరాజు మాట్లాడుతూ మొదటిసారి ఈ చట్ట పరిధిలో చేసిన ఏదేని తప్పుకు మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు రూ.10 వేలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రెండవ సారి ఈ చట్ట పరిధిలో చేసిన ఏదేని తప్పుకు 5సంవత్సరాల వరకు జైలు శిక్ష రూ. 50 వేలు జరిమానా వేయడం జరుగుతుందన్నారు. పైన తెలిపిన శిక్షలతో పాటు వైద్యుల మొదటి అతిక్రమణకు భారత వైద్య మండలి / రాష్ట్ర వైద్యులు సంఘం నుంచి న్యాయ స్థానంలో పిర్యాదు నమోదు చేయబడుతందని, దాని పరిష్కారం కోర్ట్ ద్వారా జరిగే వరకు వైద్యుని పేరు మండలి రిజిస్టరు నుంచి ఉపసంహరించ బడుతుందన్నారు. / నేర నిర్ధారణ జరిగితే వారి పేరు వైద్య మండలి రిజిస్టర్ నుండి 5 సంవత్సరాల వరకు తొలగింపబడుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో ఓన్ టౌన్ ఎస్ఐ.సీహెచ్.కుమార్, జీజీహెచ్ రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా నురున్నిస్సా బేగం, పిఠాపురం సీహెచ్సీ పీడీయాట్రిషన్ డా ఎం.కీర్తి ప్రియా, ఎన్జీవోలు కే.సింహాద్రి, డి. నాని, హెల్త్ఎడ్యుకేటర్ పి.సత్యవతి, శ్రీ హెల్త్ అసిస్టెంట్ కె.గోవింద్, ఎల్.శృతి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతదేహాల తరలింపుకు ఉచిత సేవ

రంపచోడవరం మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రధాన కేంద్రమైన రంపచోడవరం పరిసర గ్రామాల ప్రజలకు ఉచిత అంబులెన్స్ సేవలు స్థానిక మక్కా మసీదు తరపున ముస్లిం సోదరులు అందిస్తున్నారు. రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుంచి మృతదేహాలు వారి స్వగ్రామంలో నివాస గృహానికి తరలింపుకు ఈ సహాయం అందుతుంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా 'శాంతి రథం పరలోక పిలుపు' పేరుతో ఈ వాహనాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రంపచోడవరం మక్కా మసీదు కమిటీ అధ్యక్షులు గౌస్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో చాలా మంది పేద ప్రజలు ఆసుపత్రిలో మరణాలు జరిగితే మృతదేహాన్ని వారి స్వగ్రామంలోని నివాస గృహానికి తరలించేందుకు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొంత సహాయం చేయడానికి ఏర్పాట్లు చేశామన్నారు. రంపచోడవరం మండలంలో 10 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలకు ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందన్నారు. రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎవరైనా చనిపోతే ఈ వాహనాన్ని ఉచితంగా పంపించడం జరుగుతుందన్నారు. అలాగే మక్కా మసీదు కు చెందిన ఫ్రీజర్, స్ట్రెక్చర్‌తో ఈ వాహనం ద్వారా మృతి చెందిన వ్యక్తి ఇంటికి పంపించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఉచిత సర్వీస్ కొరకు ఫోన్ నెంబర్లు 94904 79777, 94907 79777లో సంప్రదించాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు చేసేందుకు సహకారం అందిస్తున్న మక్కా మసీదు కమిటీ అధ్యక్షులు గౌస్, సభ్యులను స్థానికులు అభినందించారు.

పర్మిషన్ పనిచేయదు అంటూ నూతన కార్యదర్శి ఆదేశాలు జారీ

- శంకుస్థాపన చేసిన గోతులను కప్పెట్టిన వైనం

యు.కొత్తపల్లి మేజర్ న్యూస్ : గతంలో 2022 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే పెండెం దొరబాబు చేతుల మీదగా కొత్తపల్లి మండలం కొమరగిరి గ్రామ శెట్టిబలిజపేటలో శ్రీరామ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ఆల్ పర్పస్ బిల్లింగ్ శంకుస్థాపన చేశారు. అప్పుడు బిల్డింగ్ కట్టుకునేందుకు పంచాయతీ కార్యదర్శి ఆర్డర్ కాపీని కూడా అందజేశారు. కానీ అప్పటి పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఆర్డర్ కాపీ చల్లదంటూ శంకుస్థాపన చేసిన గోతులను ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి మనసులతో ఆ గోతులను కప్పెట్టించారని అందువల్ల సుమారు 10 లక్షలు నష్టం వాటిలిందని శ్రీరామ శెట్టిబలిజ సంఘం సభ్యులు తెలిపారు. సుమారు 5 లక్షల రూపాయలతో ఆ గోతును కప్పెటగా శంకుస్థాపన చేసిన గోతులు కాంక్రీట్‌కు మొత్తం కలుపుకుంటే సుమారు పది లక్షల రూపాయలు ఖర్చు అయిందని శ్రీరామ శెట్టిబలిజి సంఘ సభ్యులు తెలిపారు. గతంలో అదే పంచాయతీ ప్రభుత్వ అధికారి ఇచ్చిన కాగితం చెల్లకపోవడమేంటంటూ సంఘ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టి వారి ఆల్ పర్పస్ బిల్లింగ్ ప్రారంభించేందుకు కృషి చేయాలని సంఘ సభ్యులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి వివరణ కోసం ఫోను చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు.

ఈ నెల 13న యువ ఉత్సవ్

- గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ, మేజర్ న్యూస్ : యువత ఈ నెల 13న నిర్వహించే యువ ఉత్సవాలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ ఉత్సవ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా యువజన అధికారి దూలం కిషోర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెతికి తీసే లక్ష్యంతో భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ యువ ఉత్సవ్ పేరుతో యువతకు వివిధ పోటీ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కాకినాడ నెహ్రూయువ కేంద్ర ఆధ్వర్యంలో యువ ఉత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 13న యానం రోడ్డు పటవల దగ్గర ఉన్న పైడా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యువ ఉత్సవ్‌లో (ఇండియా ఎట్ 2047) అనే అంశంపై స్పీచ్, పెయింటింగ్ , కవిత్వం, మొబైల్ ఫోటోగ్రఫీ విభాగాలలో వ్యక్తిగత పోటీలు మరియు కల్చరల్ ట్రెడిషనల్, ఫోక్ (గ్రూప్), సైన్స్ ఎక్స్హిబిషన్ మేళా పోటీలలో గ్రూప్ మరియు వ్యక్తిగత పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీలు విజేతలను జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి పంపబడును గెలుపొందిన అలాగే గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు, ప్రసంశా పత్రాలు ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని యువత ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటువంటి పోటీలలో పాల్గొనడం ద్వారా యువతోని ప్రతిభను నిరూపించుకునే గొప్ప అవకాశం దొరుకుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ అయన కోరారు. యువ ఉత్సవ్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవడానికి https://forms.gle/RhZHtjLWzpbcFgmx8 లింక్‌ను ఉపయోగించుకోవాలన్నారు. ఇతర వివరాములకు ఫోన్ నెంబర్ - 9000340938ను సంప్రదించలన్నారు.

డా.బీఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ, మేజర్ న్యూస్ : భారతదేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన డా.బీఆర్.అంబేద్కర్ అరుదైన వ్యక్తి అని, ఆయన దేశానికి చేసిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాల్సిన అవశ్యకత ఉందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం డా. బీఆర్.అంబేద్కర్ వర్ధంతిని సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇంద్రపాలెం జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం రచన దగ్గర నుంచి ఏదో ఒక రూపంలో అంబేద్కర్ సేవలు నిత్యం మనకు గుర్తుకు వస్తునే ఉంటాయన్నారు. భారతదేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన డా.బీఆర్.అంబేద్కర్ అరుదైన వ్యక్తి అని జిల్లా కలెక్టర్ కొనియాడారు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా ఆయన దేశానికి చేసిన సేవలు ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అణగారిన, బడుగు బలహీన వర్గాల ఉన్నతికి ఆయన అహర్నిశలు కృషి చేశారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సీపీవో పీ.త్రినాథ్, ఇన్చార్జి జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జీ.శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ అధికారి ఎం.లిల్లీ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డి.నాగార్జున, వివిధ దళిత ప్రజా ఉద్యమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు మోర్త బుజ్జి బాబు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కరని అల్లూరు జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మోర్త బుజ్జి బాబు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని స్థానిక మండల్ పరిషత్ కార్యాలయ ప్రాంగణం లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత జాతి గుండెల్లో వెలుగు నింపడానికి మన దేశంలో ఉద్భవించిన సూర్యుడు, రాజ్యాంగ సృష్టికర్త, అంటరానితనాన్ని రూపు మాపిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని యువతఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అంబేద్కర్ సేవలను కొనియాడారు. బుజ్జి బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి లబ్బర్తి ఎంపీటీసీ,టిడిపి మండల ప్రెసిడెంట్ గొల్లపూడి పెద్దిరాజు ముఖ్య అతిది గా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘననివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పెద్దాడ నూకరాజు, పెదపూడి ఆనందరావు, సత్తిబాబు, గుండేపల్లి జీవరత్నం, ఎంఆర్పిఎస్ యువకులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు.

రెవెన్యూ సదస్సుల విజయవంతమునకు కృషిచేయాలి

- ఆర్.డి.ఓ. ఎస్.మల్లిబాబు సమీక్ష

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : రెవెన్యూ సదస్సుల నేపద్యంలో కాకినాడ రూరల్ తహశీల్దార్ కార్యాలయములో గ్రామ రెవెన్యూ అధికారులు మరియు సర్వేయర్లుతో ఆర్.డి.ఓ. ఎస్.మల్లిబాబు సమావేశము నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ గతములో నిర్వహించిన రీసర్వేలో వచ్చిన పిర్యాదులు, వినతుల పై ప్రస్తుత రెవెన్యూ సదస్సులలో చర్యలు తీసుకోవాలని దీనిద్వారా రెవెన్యూ యంత్రాంగం ప్రజలు వద్దకు వెళ్లి భూసమస్యలు పరిస్కరించటం ప్రభుత్వ ఉద్దేశమని దీనికి సంబందించి గ్రామస్థాయిలో ప్రజాప్రతినిదులు, తహశీల్దార్, సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయరు, అటవి, దేవాదాయ శాఖ అధికారులు కూడా పాల్గుంటారని వచ్చిన పిర్యాదులు ఆర్.టి.జి.ఎస్. గ్రీవెన్సు పోర్టల్ లో నమోదు చేయాలని, 22ఏ జాబితాలు కూడా అందుబాటులో వుంచాలని, అస్సైండ్, ఇంటి స్థలాలు జాబితాలు కూడా అందుబాటులో వుంచాలని, భూకొలతలలో తేడాలు, సర్వే నెంబర్‌లలో మార్పులు, వారసత్వ పేర్లు నమోదు తదితర రెవెన్యూ అంశముల గురించి వినతులు మరియు పిర్యాదులు స్వీకరించాలని తెలిపియున్నారు. ఈ సమావేశములో తహశీల్దార్ ఎస్.ఎల్.ఎన్.కుమారి, డిప్యూటీ తహశీల్దార్లు ఆర్.కల్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ తహశీల్దార్లు (రిసర్వే) కే.సురేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భవాని మండల సర్వేయర్ రామకృష్ణ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల వ్యత్యాసమున్న షాపు యజమానిపై కేసు నమోదు, ఎరువులు సీజ్

- జనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎం.స్నేహితులత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఉమ్మడి తూర్పుగోదావరి మూడు జిల్లాలలో ఎరువులు, విత్తనములు మరియు పురుగుమందుల దుకాణాలలో గరిష్ట అమ్మకపు ధర కన్న ఎక్కువ ధరకు అమ్మకము చేసిన, అక్రమ నిల్వలు వుంచిన, నకిలీ విత్తనములు అమ్మకములు చేసిన స్టాక్ రిజిస్టర్లు సక్రమముగా నిర్వహించకపోయిన, సదరు దుకాణలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎం. స్నేహితులత హెచ్చరించారు. శుక్రవారం రీజనల్ విజిలెన్స్ &ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎం. స్నేహిత ఆధ్వర్యములో విజిలెన్స్, వ్యవసాయ శాఖ, లీగల్ మెట్రాలజీ అధికారులతో సంయుక్తముగా తూర్పు గోదావరి జిల్లాలలోని కోరుకొండ మండలం గాడాల గ్రామములోని "లక్ష్మీ గణేష్ ట్రేడర్స్ ఫెర్టిలైజర్స్"ను తనిఖీ చేయటమైనది. సదరు తనిఖిలలో ఎనిమిది రకముల ఎరువులలో వ్యత్యాసములు వుండుట చేత మండల వ్యవసాయ అధికారి, కోరుకొండ వారు సదరు షాపు యజమాని పై 6-ఏ క్రింద కేసు నమోదు చేసి సుమారు రూ 4,85,271/-విలువ గల 21.900 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. వీటితోపాటు 10 కిలోల వీనస్ సాయిల్ ప్లస్ %ఖీ%7 సుప్రీమ్ (న్యూట్రియంట్) బ్యాగ్‌పై యూనిట్ విక్రయ ధర లేకపోవడంపై లీగల్ మెట్రాలజీ అధికారులు రూ 43,000/-విలువ 40 బ్యాగ్‌లను స్వాధీనం చేసుకొని ఒక్క కేసు నమోదు చేశారని తెలిపారు . మొత్తం సదరు షాపు నందు రూ 5,28,271/- విలువ గల వాటిని సీజ్ చేయడమైనదని పేర్కొన్నారు. ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎం. స్నేహిత మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో ఎరువులు, విత్తనములు మరియు పురుగుమందుల దుకాణలలో నిరంతరం తనిఖీలు కొనసాగుతాయి అని, ఎవ్వరైనా ఎరువులు, విత్తనములు మరియు పురుగుమందులను గరిష్ట అమ్మకపు ధర కన్న ఎక్కువ ధరకు అమ్మకము చేసిన, అక్రమ నిల్వలు వుంచిన, నకిలీ విత్తనములు అమ్మకములు చేసిన స్టాక్ రిజిస్టర్లు సక్రమముగా నిర్వహించకపోయిన, సదరు దుకాణలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖిలలో విజిలెన్స్ డి.ఎస్.పి తాతారావు, తహశీల్దార్ విజయకుమార్, లోవరాజు పాల్గొన్నారు.

జిల్లాలో శాఖల వారి చెప్పట్టిన అభివృద్ధి పనుల పురోగతి వేగవంతం చెయ్యాలి

- సీఎస్ఆర్ కార్యకలాపాలు సమర్ధ వంతంగా చేపట్టేలా చొరవ చూపాలి - జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లాలో వివిధ శాఖల వారి చెప్పట్టిన పనుల పురోగతి వేగవంతం చెయ్యాలని, సీ ఎస్ ఆర్ కార్యకలాపాలు సమర్ధవంతంగా చేపట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై, సి ఎస్ ఆర్ పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో కలక్టర్ పి. ప్రశాంతి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి సమీక్షిస్తూ డిసెంబర్ 10, 11 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో అమరావతిలో సమావేశన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ మేరకు జిల్లాలో శాఖలా వారి చేపట్టి అమలు చేస్తున్న పనులకు సంబంధించి పనుల ఫోటోలను అందించాలన్నారు. అందులో భాగంగా పనులకు ముందు, పనులు పూర్తి చేసిన పనుల ఫోటోలు అందజేయాలన్నారు. జిల్లాలో వివిధ సంస్థల భాగస్వామ్యంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి తీరుపై సమీక్షించడం జరిగిందన్నారు. ఈనెల మూడో వారంలో దిశ సమావేశం నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబంధించి అధికారులు కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. సి ఎస్ ఆర్ పనుల్లో భాగంగా అసాగో ఇండస్ట్రీస్ గోకవరం సౌజన్యంతో రాజమహేంద్రవరం గిరిజన సంక్షేమ పీఎంఎస్ వసతి గృహం అభివృద్ధి దిశగా రు. 8 లక్షల రూపాయలతో చేపట్టిన పనులు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రాసం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ బలబద్రపురం వారి సౌజన్యంతో రు. 22 లక్షల రూపాయలతో చేపట్టనున్న గిరిజన సంక్షేమ పి ఎం ఎస్ బాలుర వసతి గృహం పనులను త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. సర్వారాయ సుగర్స్ బాటిలింగ్ యూనిట్ సౌజన్యముతో రు. 2 లక్షల రూపాయలతో చేపట్టి పూర్తిచేసిన కడియం బీసీ బాలుర వసతి గృహ భవనం పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. వివిధ సంస్థల సౌజన్యంతో జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్.అప్పలకొండ, డిఆర్డిఏ పిడి ఎన్ వివిఎస్ మూర్తి, సాంఘిక సంక్షేమ అధికారి ఎం.సందీప్, గిరిజన బీసీ సంక్షేమ శాఖ అధికారి , కే ఎన్ జ్యోతి, జిల్లా పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన వివిఏలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : వేతన బకాయిలు చెల్లించాలని వివోఏలు విధులు బహిష్కరించారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతం పరిధిలో ఉన్న వెలుగు యానిమేటర్స్ 17 మందికి జూన్ 2023 నుండి 2024 నవంబర్ వరకు వేతన బకాయిలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 3వ తేదీన మండల ఏపీఎం లకు విధులు బహిష్కరిస్తున్నట్టు వివోఏలు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి అరగాటి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రంపచోడవరం 9 మంది, దేవీపట్నం 7 మంది, గంగవరం ఒకరు, మొత్తం 17మందికి 2023 జూన్ నుండి 2024 నవంబర్ వరకు మొత్తం 18 నెలల వేతన బకాయిలు ఉన్నాయని ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు చెప్పినా ఫలితం శూన్యమని పేర్కొన్నారు. గత నెల 20న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి 17 మంది వేతన బకాయిలు చెల్లించాలని రాతపూర్వకంగా